మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 148
పేజీలు : 3
బుధవారం 24 డిసెంబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



# భక్తులను ఆపే హక్కు ఎవరికీ లేదు

- అసత్య ప్రచారాలు నమ్మొద్దు
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**టి మీడియా, డిసెంబర్ 23,తిరుమల :**

డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు జరిగే వైకుంఠ ద్వార దర్శనాలపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రంగా ఖండించారు. తొలి మూడు రోజులలో టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులకు మాత్రమే తిరుమలకు అనుమతి ఉంటుందని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.ఏడుకొండలపైకి వచ్చేందుకు ఎవరి అనుమతి అవసరం లేదన్నారు. భక్తులను ఆపే హక్కు కూడా ఎవరికీ లేదన్నారు. తొలి మూడు రోజులు డిప్ విధానం ద్వారా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే క్యూలైన్?లోకి అనుమతిస్తామన్నారు. మిగతా ఏడు రోజులు సర్వ దర్శనానికి నేరుగా భక్తులు రావచ్చన్నారు.

**ఏ రోజు ఎంతెంతమంది**

తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ-డిప్ ద్వారా టీటీడీ టోకెన్లు కేటాయించింది. వైకుంఠ ఏకాదశి తొలి 3 రోజుల దర్శన టోకెన్ల కోసం 25,72,111 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఈ-డిప్ ద్వారా 1.76 లక్షల టోకెన్లను జారీ చేసినట్టు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి సందఠరేగా 8,71,340 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఈ-డిప్ ద్వారా 57వేల మందికి టీటీడీ టోకెన్లు కేటాయించింది. ఈ నెల 31న దర్శనానికి 8,52,404 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 64 వేల మందికి కేటాయించగా జనవరి 1న దర్శనానికి 8,48,367 మంది రిజిస్ట్రేషన్ 55 వేల మందికి టోకెన్ల కేటాయించడం జరిగింది.వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి 3 రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా అన్ని రకాల సిఫార్సు దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. వైకుంఠ ఏకాదశి రోజున 70 వేల మందికి దర్శన ఏర్పాట్లు చేయగా గంటకు 4,300 మందికి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ నెల 30న (వైకుంఠ ఏకాదశి) దర్శన సమయం 20 గంటలు కాగా సామాన్యులకు 15.15 గంటలు, వీఐపీలకు 4.45 గంటలు కేటాయించినట్లు టీటీడీ తెలిపింది.ఈ నెల 31న (వైకుంఠ ద్వాదశి) 75 వేల మందికి దర్శన ఏర్పాట్లు చేయగా 19 గంటల దర్శన సమయం కేటాయించింది. ఈ నెల 31న సామాన్యులకు 16.45 గంటలు, వీఐపీలకు 2.15 గంటలు కేటాయించింది. జనవరి 1న 68 వేల మంది భక్తులకు టీటీడీ దర్శన ఏర్పాట్లు చేసింది. భక్తుల దర్శనాల కోసం 17.30 గంటల సమయం కేటాయించగా సామాన్యులకు 15.15 గంటలు, వీఐపీలకు 2.15 గంటలు కేటాయించినట్లు టీటీడీ వెల్లడించింది.

**స్థానికుల కోసం రోజుకు 5వేల టోకెన్లు**

చివరి 3 రోజులైన జనవరి 6, 7, 8 తేదీల్లో స్థానికుల కోసం రోజుకు 5 వేల టోకెన్లు చొప్పున డిసెంబర్ 10న విడుదల చేయనున్నట్లు పేర్కొంది. వైకుంఠద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ప్రకటనలో పేర్కొంది.

# పనితీరుపై నేనే సమీక్షిస్తా

## కార్యాచరణకు అధికారుల సహకారం కార్యదర్శుల భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి



**టి మీడియా, డిసెంబర్ 23,హైదరాబాద్ బ్యూరో:**

సచివాలయంలోని అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్(ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) సమీక్షిస్తారని తెలిపారు. ప్రతి నెల కార్యదర్శులు సీఎస్‌కు రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై స్వయంగా తానే సమీక్షిస్తానని సీఎం చెప్పారు.

**సమన్వయం కోసం మెకానిజం**

అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని, అభివ ృద్ధి విషయంలో సమన్వయం కోసం మెకానిజం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించామన్నారు. కొన్ని ప్రణాళికలు సైతం రూపొందించుకున్నట్లు తెలిపారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడ్డాయన్నారు.

**సహకారం ఉండాలి**

ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేసి రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్పష్టమైన విధానాలతో ముందుకెళ్తున్న సందర్భంలో గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలని సీఎం అన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో సీఎస్ రామక ృషా?రావు, వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**వివరాలు ఇవ్వండి**

26లోగా రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను సీఎస్?కు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంపై ఆరా తీశారు. జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో విభాగాధిపతులు పరిశీలించాలని సూచించారు. ఇక నుంచి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. జనవరి 26లోగా అద్దె భవనాల్లోని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు.





# మేడారానికి రావొద్దు

- గద్దెల విస్తరణ పరిశీలించిన మంత్రులు పొంగులేటి, సీతక్క

**టి మీడియా, డిసెంబర్ 23,ములుగు:**

జిల్లా మేడారం జాతర అభివ ృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. రేపు మేడారంలో కొత్తగా నిర్మించిన పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల పునఃప్రతిష్టాపన ఉన్నందున భక్తులెవరూ రేపు మేడారానికి రావొద్దని సీతక్క తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ చరిత్రలో

మిగతా 3లో..

# ఆలయంలో 50కేజీల బంగారం మాయం

- 30 విగ్రహాలు ధ్వంసం

**టి మీడియా, డిసెంబర్ 23 , తిరుమల :**

కొండపైనే కాదు కొండ కింద కూడా వైఎస్సార్సీపీ హయాంలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఒక వైపు తిరుమలలో పరకామణిలో చోరీ, కల్తీ నెయ్యి, వస్త్రాల కొనుగోళ్లలో అవినీతి అంశాలపై విచారణ జరుగుతుండగా తాజాగా తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి విమాన గోపురం పనుల్లో 50 కిలోల బంగారం మాయమైందనే ఆరోపణలపై విజిలెన్స్ విభాగం లోతుగా విచారణ జరుపుతోంది. 30 విగ్రహాలు ధ్వంసమైన విషయం కూడా తెరపైకి వచ్చింది.

**బంగారు తాపడం పేరుతో**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. వైఎస్సార్సీపీ హయాంలో 2022-23 మధ్యకాలంలో ఈ ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వంద కిలోల బంగారం కేటాయించింది. ఇందులో భాగంగా తొమ్మిది పొరల (9 లేయర్లు)తో తాపడం చేయాల్సి ఉండగా, రెండు పొరలతో సరిపెట్టి దాదాపు సగం బంగారాన్ని మాయం చేసినట్లు ఆరోపణలున్నాయి. విమాన గోపురంపై 30 విగ్రహాలు ధ్వంసం చేసి, ఆపై బంగారు



తాపడం పనులు చేసినట్లు అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి.

**కాంట్రాక్టర్‌ను కాదని సబ్ లీజు**

ఈ అంశాన్ని బయటకు రాకుండా నాటి తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవోగా ఉన్న ధర్మారెడ్డి జాగ్రత్త పడినట్లు సమాచారం. విమాన గోపురం పనులకు అసలు కాంట్రాక్టర్‌ను కాదని సబ్ లీజు కింద వేరే ఇద్దరికి పనులు అప్పజెప్పినట్లు దేవస్థానానికి ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం ఈ అంశాలన్నింటిపై దేవస్థానం విజిలెన్స్ విభాగం విచారణ చేపట్టింది. అప్పటి ఫిర్యాదుదారుల నుంచి వివరాలు సేకరించడంలో నిమగ్నమైంది. దీంతోపాటు బంగారు తాపడం పనులు చేసిన కార్మికులను కూడా విచారించి, ఎన్ని విగ్రహాలు ధ్వంసం చేశారు? బంగారం ఎంత వాడారు? అనే అంశంపై ఆరా తీస్తోంది.

**ఎప్పుడూ సందడిగానే**


తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం అత్యంత పురాతనమైన ఆలయం. సమున్నత గోపురాలతో, అపురూప శిల్ప కళాసంపదతో అలరిస్తున్న ఈ దేవాలయం వెయ్యి సంవత్సరాలకు పైగా నిత్యం పూజలందుకుంటోంది. శయనమూర్తిగా ఉన్న స్వామి వారి దర్శనం అనేక పాపాలను తొలగిస్తుంది. తిరుమల వెళ్లే యాత్రికులు ఇక్కడ స్వామిని దర్శించుకోవడం సంప్రదాయంగా వస్తోంది. నిత్యం వేలాదిమందియాత్రికులతో రద్దీగా ఉండే శ్రీ గోవిందరాజస్వామి కోవెల ఎప్పుడూ సందడిగానే ఉంటుంది.

**గోవిందరాజులు వెలసినారు కాబట్టి**

ఆలయ చరిత్ర తిరుపతి నగరం ఏర్పడక ముందే ఈ ఆలయ నిర్మాణం జరగడం విశేషం.పదకొండవ శతాబ్దంలో చోళ రాజైన కుళొత్తంగ చోళుని పాలన కాలంలో శ్రీమద్ రామానుజాచార్యులు తిరుమల క్షేత్రానికి వచ్చారు. ఆ కాలంలో కొండ దిగువ ప్రాంతంలో కొత్తూరు అనే కుగ్రామం ఉండేది. తమిళనాడులోని చిదంబరం నుంచి తెప్పించిన గోవిందరాజస్వామి విగ్రహానికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఆయన ప్రతిష్టించారు. ఆ ఆలయమే ఇది. ఈ ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని నూతన పట్టణం ఏర్పడింది. అదే అభివ ృద్ధి చెందిన తిరుపతిమహానగరి. గోవిందరాజులు వెలసినారు కాబట్టి గోవిందరాజపట్టణం అనీ, రామానుజచార్యుల వారు ప్రతిష్టించారు కనుక రామానుజపురం అనీ పిలిచేవారు. కాలక్రమేణ తిరుపతిగా మారింది. తిరు అంటే తమిళంలో శ్రీ అని అర్థం. శ్రీపతి అంటే వేంకటేశ్వరస్వామి అని కూడా అర్థం.

# రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

## 4 చోట్ల క్రిమినల్ కేసులు



**టి మీడియా, డిసెంబర్ 23,అమరావతి బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఆకస్మిక తనిఖీల్లో 4 చోట్ల క్రిమినల్ కేసులు ఏసీబీ అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో సోదాలు చేపట్టారు. నవంబరు 5, 6 తేదీల్లోనూ పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్దమొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు.విశాఖ జగదాంబ సెంటర్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు, ఇద్దరు సిబ్బంది ఇళ్లలో సోదాలు చేశారు. విజయనగరం జిల్లా భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామక ృష?, ఐదుగురు సిబ్బంది ఇళ్లలో సోదాలు నిర్వహించగా అనంతపురం జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రసాద్‌బాబు, ఇతరులపై ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కూడా కేసు నమోదు చేశారు. ఇన్‌ఛార్జ్ సబ్‌రిజిస్ట్రార్ షేక్ మహమూద్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది ఇళ్లలో సోదాలు నిర్వహించారు.ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో విజయనగరం జిల్లా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సబ్ రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామక ృష? సహా ఆరుగురు సిబ్బంది ఇళ్లలో తనిఖీలు చేసి పలు కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనధికార విధులు నిర్వహించే కనకరాజు ఇంటి నుంచి రూ.15 లక్షలు క్యాష్?, 12 బ్యాంక్ పాసు పుస్తకాలతో పాటు ఆస్తుల దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. 20 రోజుల కిందట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేసిన తనిఖీల్లో అనిశా అధికారులకు, సబ్? రిజిస్ట్రార్?కు చెందిన ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా సబ్ రిజిస్ట్రార్ రామకృష? సహా మిగిలిన సిబ్బంది ఇళ్లల్లో ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేశారు.

**చిలుమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో ఏసీబీ సోదాలు**

శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు అనంతపురంలో నివాసం ఉంటున్నారు. చిలమత్తూరులో ఉంటున్న సోమశేఖర్ అనే వ్యక్తి ద్వారా సబ్ రిజిస్ట్రార్‌కు నగదు లావాదేవీలు ఉన్నాయనే విషయమై గతంలో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాలతో ఇవాళ మళ్లీ ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు.అనంతపురంలోని ప్రసాద్ బాబు ఇంట్లో, చిలమత్తూరు ఉంటున్న సోమశేఖర్ నివాసంలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు

మిగతా 3లో..

# రాహుల్‌ది భారత్ బద్‌నామ్ యాత్ర

- ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన



**టి మీడియా, డిసెంబర్ 23 , ఢిల్లీ బ్యూరో :**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత హుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శించారు.

**సంస్థల స్వాధీనం- రాజ్యాంగానికి ముప్పు**

భారత్‌లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళు _న్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతున్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్‌కు మద్దతిస్తే బెదిరింపులు ఎదుర్కొవాల్సి వస్తోందని తెలిపారు.

**'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు**

వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు.విదేశాల్లో భారత్ ప్రతిష'ను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శరాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ పర్యటనలు అంటే భారత్‌ను విమర్శించడం రాహుల్గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్‌ను

# బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు

2లో..

# దుర్గగుడిలో భక్తుల సేవలకు చర్యలు

- పక్కాగా మూడంచెల ప్రణాళిక

**టి మీడియా, డిసెంబర్ 23 , విజయవాడ :**

విజయవాడ కనకదుర్గ ఆలయంలో భక్తుల సేవల మెరుగుకు ప్రక్షాళన చర్యలు ఆరంభమయ్యాయి. సేవల్లో సంత ృప్తి స్థాయి ఆధారంగా ఇటీవల రాష్ట్రంలో 7 ప్రధాన ఆలయాలపై ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో దుర్గగుడి చివరి స్థానానికి పరిమితమైంది. దీంతో ఆలయ అధికారులు అంతర్మథనంలో పడ్డారు. ప్రస్తుతం 3 నెలలు, ఏడాదిలో ఎలాంటి మార్పులు చేయాలనే లక్ష్యంతో పక్కాగా మూడంచెల ప్రణాళిక రూపకల్పన చేశారు. దీనిలో భాగంగా భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే ఆలయ అధికారులు దీనిపై ద ృష్టి సారించారు.



**తాగునీటి ప్లాంట్ ఏర్పాటు**

ఇకపై తాగునీటిని బాటిళ్ల రూపంలో అందించనున్నారు. ఆలయ పరిసరాల్లో15 తాగునీటి పాయింట్ల ఏర్పాటు చేయనున్నారు. మరుగుదొడ్ల కొత్తవి నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఘాట్‌రోడ్డు పై ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా చర్యలు తీసుకోనున్నారు. వయోవ ృద్ధులు, వీఐపీలను కింద నుంచి దర్శనాలకు తీసుకు వెళ్లేందుకు వాహనాల ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి ప్లాంట్‌ను కొత్తగా నిర్మించనున్నారు. భక్తులు కూర్చునేందుకు వీలుగా వందకు పైగా బెంచీల ఏర్పాటు చేస్తున్నారు.

**పారిశుద్ధ్య కార్మికులు పెంపు**

తడి, పొడి చెత్త బుట్టలు వేర్వేరుగా పెట్టి, గతంలో కంటే పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచారు. సూపర్‌వైజర్లను పెంచి, పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర పర్యవేక్షణ వారి ద్వారా నిర్వహిస్తున్నారు. చెత్త నిర్వహణపై భక్తులకు అవగాహన పెంచుతున్నారు. త్వరగా భవన నిర్మాణాలు పూర్తి అయితే నిర్మాణ సామగ్రి తొలగించేందుకు సాధ్యం అవుతుంది.

**గంటకోసారి క్యూలైన్ల శుభ్రత పరిశీలన**

ఆలయ అధికారులు భక్తుల దర్శనాలపై ప్రత్యేక ద ృష్టి సారించారు. సెక్యూరిటీ సిబ్బందితో క్యూలైన్ల క్రమబద్ధీకరణ చేస్తున్నారు. గంటకోసారి క్యూలైన్ల శుభ్రత చెక్? చేస్తున్నారు. తాగునీరు, మజ్జిగ క్యూలైన్లలో వేచివున్న వారికి అందజేస్తున్నారు. క్యూలైన్లు దర్శనాలకు మరింత అనువుగా ఉండేలా మార్పులు చేయనున్నారు. ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు చేస్తున్నారు. వ ృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల కోసం నూతనంగా లిఫ్ట్‌ల ఏర్పాటు చేశారు. మహామండపం ఏడో అంతస్తులో భక్తులు వేచి ఉండేందుకు వీలుగా సౌకర్యాల కల్పన.

**భక్తుల అభిప్రాయ సేకరణ**

ఉదయం నుంచి రాత్రి వరకు కూడా ఉచిత ప్రసాదాల పంపిణీ అందిస్తున్నారు. అన్న ప్రసాదం ఎక్కువ మందికి అందించాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నారు. లడ్డూ, పులిహోర, చక్కెర పొంగలి నాణ్యతను చూసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. అన్నదాన భవనంలో బెంచీకి ఇద్దరు పర్యవేక్షకులను నియమించారు. వారు భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఉదయం వేళ అల్పాహారం ఏర్పాటుతో పాటు వారాంతాలు, పర్వదినాల్లో క్యూలైన్లలో భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నారు. అదే విధంగా రాత్రి వేళ కూడా అన్నప్రసాదం నిర్వహిస్తున్నారు. ఏడాదిలో నూతన అన్నదానం, ప్రసాదాల తయారీ భవనాలు అందుబాటులోకి తీసుకురానున్నారు.ఐవీఆర్ఎస్ ద్వారా భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల సేకరణ మేరకు ప్రభుత్వం ర్యాంకులను కూడా విడుదల చేసింది. ఆలయ సౌకర్యాల్లో ఏఏ అంశాల్లో ఎంత మేర సంత ృప్తిగా ఉన్నారు వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| అంశం | సంతృప్త శాతం |
|---|---|
| తాగునీరు, వసతులు | 59.9 |
| పారిశుద్ధ్యం నిర్వహణ | 62.4 |
| దర్శనాలు | 67.9 |
| ప్రసాదం (రుచి, శుచి) | 75.7 |

మరోవైపు రాష్ట్రంలోని దేవాలయాల్లో డిజిటల్ చెల్లింపులను పెంచాలని ప్రభుత్వం సీరియర్?గా ఉంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 ప్రధాన ఆలయాలకు ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించింది. దీనిలో భాగంగా విజయవాడ కనకదుర్గగుడిలో ఇకపై సేవలను పూర్తిగా డిజిటల్ రూపంలోకి మారుస్తున్నారు. భక్తులకు క్యూలైన్లలో నిలబడే ఇబ్బంది ఇక ఉండదు. దర్శనం టికెట్లు, ప్రత్యేక పూజలు, ఆర్జిత సేవలు అన్నీ ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వసతి గదుల కోసం కూడా డిజిటల్ పేమెంట్?నే చేయాల్సిందే. చివరకు కేశఖండన టికెట్లు, లడ్డూ ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి తీసుకురానున్నారు. హుండీ కాకుండా, ఆలయానికి ప్రత్యేకంగా ఇచ్చే విరాళాలు ఇకపై ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించనున్నారు.



# సెక్యులర్ వాదులారా ఖబర్దార్

- విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్

**టీ మీడియా, డిసెంబర్ 23, మక్తల్**

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు బంగ్లాదేశ్ లో దీపు చంద్ర పై జరిగిన సంఘటన మక్తల్ లో నిరసన తెలిపారు.హిందువులను అంతమొందించే జీహాదీ కుట్రలు ఇక సాగవనిబంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండ, ఇటీవల దీపు చంద్ర కిరాతక హత్యను ఖండిస్తూ మతోన్మాద జీహాదీ గుండాలకు వ్యతిరేకంగా మక్తల్ లో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. స్వామి వివేకానంద చౌరస్తా లో బాంగ్లాదేశ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. నారాయణపేట జిల్లా స్థానిక మక్తల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తానందు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్లో హిందువుల పైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో జరుగుతున్న హిందువులపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ మైనారిటీలైన హిందువులకు రక్షణ లేదంటూ పేర్కొనడం జరిగింది భారతదేశంలో మైనారిటీలకు ఏ చిన్న సంఘటన జరిగిన మేమున్నామంటూ మాట్లాడే సికులర్ వాదులు ఇప్పుడు ఎక్కడున్నారని అన్నారు భారతదేశం సహా మత సమ్మేళనం అని ఒక్క హిందువులే భావిస్తున్నారని ఏ ఒక్క మతానికి సామత ప్రేమ లేదని వారన్నారు అదేవిధంగా వెస్టిన్ దేశాలు ఇస్లాం రాడికల్స్ తీవ్రవాదులు అక్కడున్న ఇందు మైనార్టీల పైన దాడులు చేసిన భారతదేశంలో ఉన్న సెక్యులర్ వాదులు ఖండించడం లేదన్నారు వారికి అనుకూలంగా నినాదాలు చేస్తూ సేవ్ గాజా అనే నినాదాలు చేస్తారని అటువంటి వారు ఇతర దేశాలకు వెళ్లి ఉండొచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్, ఏబీవీపీ, బికేస్, అయ్యప్ప స్వాములు, పట్టణ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు

**టి మీడియా,డిసెంబర్ 23, హైదరాబాద్:**

లండన్ నుండి హైదరాబాద్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చిందని, విమానం ల్యాండ్ అయిన తర్వాత ఏరోడ్రోమ్ అధికారులు ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లను ప్రారంభించారని విమానాశ్రయ వర్గాలు మంగళవారం తెలిపాయి. సోమవారం నాడు హీత్రో నుండి హైదరాబాద్‌కు వస్తున్న బీఏ 277 విమానానికి బాంబు బెదిరింపు ఉన్నట్లు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ కస్టమర్ సపోర్ట్ సేవకు ఒక ఈ-మెయిల్ వచ్చిందని అధికారులు తెలిపారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ప్రామాణిక భద్రతా ప్రక్రియను ప్రారంభించారు.ఆ విమానం ఇప్పటికే హీత్రోకు బయలుదేరిందని అధికారులు సూచించారు. ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లలో విమానాన్ని ఐసోలేషన్ చేయడం, సామాను, ప్రయాణీకులను స్క్రీనింగ్ చేయడం, అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచడం, స్నిఫర్ డాగ్‌లను సేవలోకి తీసుకురావడం వంటివి ఉన్నాయని వర్గాలు తెలిపాయి. ఈ నెల ప్రారంభంలో ఇండిగోకు చెందిన మదీనా-హైదరాబాద్, షార్జా-హైదరాబాద్ విమానాలను లక్ష్యంగా చేసుకుని, రెండు వేర్వేరుగా ఇలాంటి ఈమెయిళ్లు విమానాశ్రయానికి అందాయి. దీంతో మదీనా-హైదరాబాద్ విమానాన్ని అహ్మదాబాద్ విమానాశ్రయానికి మళ్లించారు.




# వాహనాలు ఢీ.. ఇద్దరు మృతి

**టి మీడియా, డిసెంబర్ 23 , ఢిల్లీ బ్యూరో :**

ఉత్తరాది రాష్ట్రాల్లో చలితీవ్రత పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో ఉషో?గ్రతలు పడిపోయాయి. దట్టంగా పొగమంచు కురుస్తోంది. ఈ పొగ మంచు కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా పొగమంచు తీవ్రతకు విజిబిలిటీ పడిపోవడంతో లక్నో-వారణాసి హైవేపై ప్రమాదం చోటు చేసుకుంది. పలు వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి . ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు.ఉత్తర ప్రదేశ్‌లోని అమేథీ జిల్లాలో గల జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ పొగమంచుకు రోడ్డుపై వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో అమేథీ-సుల్తాన్‌పూర్ మలుపు సమీపంలో ఓ ట్రక్కు రోడ్డు పక్కనఉన్నరెయిలింగ్‌ను ఢీ కొట్టింది. ఆ తర్వాత మరో మూడు ట్రక్కులు, ఒక కారు, బస్సు ఒకదానికొకటి ఢీ కొన్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివేక్ సింగ్ తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా.. 16 మంది గాయపడ్డట్లు చెప్పారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఢీకొన్న వాహనాలను యంత్రాల సాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులకు పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. పొగమంచు పరిస్థితుల కారణంగా విజిబిలిటీ సరిగా లేదని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



# విజయోత్సవ ర్యాలీలో అపశ్రుతి

## సర్పంచ్ కారు కింద పడి ఏడేళ్ల బాలిక మృతి

**టి మీడియా, డిసెంబర్ 23 , వికారాబాద్:**

జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోడూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లీబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక దుర్మరణం చెందింది.వివరాల్లోకి వెళ్తే.. సర్పంచ్‌ల ప్రమాణస్వీకరం సోమవారం నాడు పూర్తి కావడంతో రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లీబాయ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పర్మిషన్ లేకున్నా డీజేతో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఆ ర్యాలీని చూస్తున్న సమయంలోనే ఏడేళ్ల చిన్నారి కుర్వా సౌజన్యపై నుంచి సర్పంచ్ కారు వెళ్లింది. కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలు కావడంతో బాలికను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.బాలిక మ ృతితో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త నెలకొంది. ర్యాలీలో సర్పంచ్ కారు కింద పడటంతోనే తన కూతురు మరణించిందని బాలిక తండ్రి, గ్రామస్తులు ఆరోపించారు. కానీ బాలిక కారు కింద పడలేదని సర్పంచ్ భర్త పెంటయ్య వాదించారు. దీంతో ఆస్పత్రి ముందు బాధిత కుటుంబసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడకు వచ్చిన పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపించేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## 12 మంది పిల్లలు...5 పందులు

- విద్యారంగంపై నిర్లక్ష్యానికి చిత్రమిదీ

**టి మీడియా, డిసెంబర్ 23 , మహబూబ్‌నగర్ :**

అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో ప్రీస్కూళ్లుగా మారుస్తామంటూ సర్కార్ చేస్తున్న ప్రచారానికి విరుద్ధంగా క్షేత్రస్థాయి దురరే ద ృశ్యమిది. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో పూర్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ప్రాంతంలో పందులు తిరుగాడుతుంటే.. బిక్కు బిక్కుమంటూ భోజనం కోసం పిల్లలు క్యూలైన్‌లో నిలబడ్డారు. నమస్తే తెలంగాణ పత్రికలో ఇవాళ ఈ ఫొటో ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో విద్యారంంపై జరుగుతున్న నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.కాంగ్రెస్ గద్దెనెక్కాక రెండేళ్లలో తెలంగాణ ప్రభుత్వ విద్యాసంస్థల్లో 102 ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు జరిగి 2188 పిల్లలు అసుపత్రుల పాలయ్యారని.. వివిధ కారణాల వల్ల 118 మంది ముక్కుపచ్చలారని పిల్లలు చనిపోయారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇంత దారుణమైన పరిస్థితులు ఉన్నా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

**టి మీడియా,డిసెంబర్ 23, హైదరాబాద్:**

సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ మండల చింతల్‌ఘాట్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారి 65పై కరా?టక నుండి హైదరాబాద్ వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న మరో బస్సును తప్పించే ప్రయత్నంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం రోడ్డు పక్కకు దూసుకెళ్లింది.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సులో ఉన్న వారందరూ అత్యవసర ద్వారం ద్వారా బయటకు వచ్చి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానిక అధికారులు, అత్యవసర సేవల సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని తక్షణ సహాయాన్ని అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఈ ప్రమాదానికి దారితీసిన కచ్చితమైన పరిస్థితులపై దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఈ ప్రమాదం డ్రైవర్ తప్పిదం వల్లే జరిగిందా? ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



# అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను వారసులకు చేరవేయడమే

# మీ డబ్బు-మీ హక్కు



**టి మీడియా, డిసెంబర్ 23 , హైదరాబాద్ బ్యూరో :**

మనం కష్టపడి దాచుకున్న ప్రతి రూపాయి విలువైనదే. అయితే కొన్నిసార్లు వివిధ కారణాల వల్ల మన కుటుంబ సభ్యులు లేదా మనం పాత బ్యాంకు అకౌంట్లలో డిపాజిట్ చేసిన సొమ్మును క్లెయిమ్ చేసుకోవటం మర్చిపోతుంటాం. అలాగే బ్యాంకు ఖాతాదారులు అకస్మాత్తుగా మరణించినా వారి ఖాతాల్లోని డిపాజిట్ల వివరాలు పూర్తిగా వారసులకు తెలియవు. ఖాతాదారుల నామినీ వివరాలు సక్రమంగా లేకపోవటంతో రూ.వేల కోట్లు దేశంలోని వివిధ బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. అలాంటి అన్‌క్లెయిమ్డ్? ఆస్తులను తిరిగి అసలైన వారసులకు చేరవేయటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆర్థికశాఖ మీ డబ్బు- మీ హక్కు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**1.98 లక్షల ఖాతాలు రూ.46.43 కోట్లు**

బ్యాంకులో పదేళ్లపాటు ఎటువంటి ట్రాన్సాక్షన్ నిర్వహించని ఖాతాలను ఇన్‌ఆపరేటివ్ ఖాతాలుగా పరిగణించి అందులోని మొత్తాన్ని బ్యాంకులు ఆర్బీఐ నిర్వహించే డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్(డీఈఏ) ఫండ్‌కు బదిలీ చేస్తాయి. ఇలా పదేళ్ల పాటు క్లెయిమ్ చేయకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 12 బ్యాంకుల పరిధిలో 1.98 లక్షల ఖాతాలకు సంబంధించి రూ.46.43కోట్లు, ఎల్ఐసీ ఆఫ్ ఇండియాలో 3,869 ఖాతాల్లో రూ.2.93కోట్లు ఉన్నట్లు సంబంధిత అధికారులు గుర్తించారు.

**కలెక్టరేట్‌లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై అవగాహన**

ఆయా ఖాతాల్లోని క్లెయిమ్ చేయని డిపాజిట్లను వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు రేపు బుధవారం (ఈనెల 24) ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 వరకు కలెక్టరేట్‌లో అవగాహన కల్పించనున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంరెడ్డి ఈటీవీ భారత్?కు తెలిపారు. బ్యాంకు శాఖ, బీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్స్ తదితరాల్లో దేనికి సంబంధించి అయినా అధికారులను సంప్రదించవచ్చని ప్రజలకు సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్‌ను పొందడానికి గేట్‌వే టు యాక్సెస్ ఇనార్మేషన్(ఉద్గమ్) పేరిట ఓ పోర్టల్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఇందులో వివరాలు నమోదుచేయటం ద్వారా అన్‌క్లెయిమ్డ్ ఖాతాదారుల వారసులు ఆ మొత్తాన్ని తిరిగి పొందే అవకాశాలు ఉన్నాయి.

**ఉద్గం స్కీమ్ అంటే**

క్లెయిమ్ చేయని బీమా పాలసీలు, బ్యాంకు డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్, డెవిడెండ్లు, స్టాక్? మార్కెట్లలోని షేర్లు ముగిసిన ఖాతాల్లోని మొత్తాన్ని తిరిగి పొందేలా కేంద ప్రభుత్వం ఉద్గం పోర్టల్? ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ప్రధాన ఉద్దేశం 'మీ డబ్బు - మీ హక్కు' పేరుతో అక్టోబరు నెలలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్? ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ అవగాహన కార్యక్రమం అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు కొనసాగుతోందని తెలిపారు. 2026 సెప్టెంబర్? 30 వరకు ఇది అమలులో ఉంటుంది.

**దేశవ్యాప్తంగా రూ. లక్షా 84వేల కోట్లు**

బ్యాంకు ఖాతాల్లోని డబ్బును ఎవరూ క్లెయిం చేయని మొత్తం దేశంలో దాదాపు రూ.1.84 లక్షల కోట్ల వరకూ ఉంది. ఈ మొత్తాన్ని అసలైన హక్కుదార్లకు చేర్చాలనే లక్ష్యంతో 'మీ డబ్బు-మీ హక్కు' అనే ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్లెయిం చేసుకోని డబ్బును తిరిగి పొందడం ఎలా అనే వివరాలను ఇలా తెలుసుకోవచ్చు.

**ఏం చేయాలి**

క్లెయిమ్? చేయని డిపాజిట్‌ను గుర్తించిన తర్వాత సంబంధిత బ్యాంకు శాఖకు వెళ్లాలి. బ్యాంకు క్లెయిమ్? ఫారాన్ని అందిస్తుంది. దానిలో పూర్తి వివరాలను నమోదు చేయాలి. దీంతోపాటు అవసరమైన అన్ని ధ ృవీకరణ పత్రాలను జతచేయాలి. ఒక వేళ ఖాతాదారుడే సొంతంగా క్లెయిం చేస్తుంటే ఆధార్, పాన్, పాస్‌పోర్టు, లైసెన్సులాంటి ధ్రువీకరణలు అవసరం ఉంటుంది. చట్టపరమైన వారసులు, నామినీలు క్లెయిమ్? చేస్తే, ఖాతాదారు మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, వారసత్వ ధ్రువీకరణ పత్రాల్లాంటివి సమర్పించాలి. అన్ని వివరాలను పరిశీలించిన తర్వాత బ్యాంకు సిబ్బంది క్లెయిమ్?ను పరిష్కరిస్తుంది. దీనికి కొంత సమయం తీసుకుని పరిష్కరిస్తారు.

# డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

- రూ.100 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు

**టి మీడియా,డిసెంబర్ 23, మహబూబ్‌నగర్:**

తెలంగాణలోని మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఇటీవల కిషన్ నాయక్‌పై కేసు నమోదు చేసిన ఏసీబీ, ఈ నేపథ్యంలో విస్త ృత స్థాయిలో తనిఖీలు చేపట్టింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, కిషన్ నాయక్‌కు రూ.100 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన నివాసంతో పాటు బంధువులు, స్నేహితులకు చెందిన ఇళ్లలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. మొత్తం 12 ప్రాంతాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.సోదాల సందరరేగా కీలక పత్రాలు, నగదు, విలువైన వస్తువులపై ఏసీబీ ద ృష్టి సారించింది. ప్రస్తుతం సోదాలు కొనసాగుతుండటంతో పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఏసీబీ విచారణ పూర్తయ్యాక మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



# సర్పంచులు సన్మానించిన మిత్రబృందం

**టీ మీడియా, డిసెంబర్ 23, ఆత్మకూరు:**


ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ రజిత భాయ్ శంకర్ రావు కు 1996-97 బ్యాచ్ మిత్ర బ ృందం అభినందించి శాలువాలు వేసి పూలమాలతో సత్కరించారు. మీరు ప్రజా సేవలో మరెన్నో నూతన అధ్యాయాలు లికించాలని గ్రామ అభివ ృద్ధికి దోహదపడాలని మనసూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, వాకిటి రవి,శేఖర్ గౌడ్, నవీన శీను, రఘు గోవర్ధన్ నాగేంద్రం జిబి సీను, హరి లు పాల్గొన్నారు.



# ఐపీఎస్‌లకు డీఐజీలుగా పదోన్నతి

**టి మీడియా,డిసెంబర్ 23, హైదరాబాద్:**

తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఆరుగురు ఐపీఎస్ అధికారులను డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదాకు పదోన్నతి కల్పించేందుకు ఎంప్యానెల్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికె. రామక ృషా?రావు ఒక ఉత్తర్వు జారీ చేశారు. పదోన్నతులు పొందిన ఐపీఎస్ అధికారుల్లో ఎన్ శ్వేత, ఆర్ భాస్కరన్, జి చందన దీప్తి, కల్మేశ్వర్ శింగెనవర్, రోహిణి ప్రియదర్శిని, ఎస్ఎం. విజయ్ కుమార్. పదోన్నతి పొందిన వారిలో, కింది పోస్టింగ్‌లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్వేత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, డిడి, హైదరాబాద్‌గా కొనసాగుతారు. భాస్కరన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సిఐ సెల్, ఇంటెలిజెన్స్‌గా కొనసాగుతారు. చందన దీప్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రైల్వేస్, సికింద్రాబాద్‌గా కొనసాగుతారు. విజయ్ కుమార్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సిద్దిపేటగా కొనసాగుతారు. కల్మేశ్వర్ శింగేనవర్, రోహిణి ప్రియదర్శిని ఇద్దరూ కేంద్ర డిప్యూటేషన్‌పై ఉన్నారు.




# జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ పై ఫిర్యాదు

**టి మీడియా ,డిసెంబర్ 23 ,పెబ్బేరు :**

జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువకు అంతరాయం లేకుండా అంతరాయం లేకుండా నిరంతరం సాగునీటిని విడుదల చేయాలని పెబ్బేరు మండల బిజెపి నాయకులు కోరారు నీటిపారుదల శాఖ ఈఈ జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు పంట సాగుకు నీరు ఎంతో కీలకమని రైతులకు ప్రథమ ప్రాధాన్యతగా మీరు ఇవ్వాలని బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కోరారు ఎండాకాలంలో కాలువల నిర్మాణం పూడికతీత పనులు చేపట్టి వచ్చే సీజన్ నాటికి నీటి సరఫరాకు సిద్ధంగా చేయాలని కోరారు.



# మత్తులో యువతరం

**• కుటుంబాలను రోడ్డున పడేస్తున్న గంజాయి**

**టి మీడియా, డిసెంబర్ 23 , హైదరాబాద్ బ్యూరో :**

ఈ తరం యువత చాలా త్వరగా చెడు అలవాట్లకు బానిసవుతోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించకపోవడమే ఇందుకు కారణం. క్షేత్రస్థాయిలో సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో దీని ప్రభావం వారి కుటుంబాలపై పడుతోంది. ముఖ్యంగా 20 నుంచి 25 మధ్య ఉన్న వయసు వారు గంజాయి తరలిస్తూ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. దీన్ని పీలుస్తూ, విక్రయిస్తూ ఆ మత్తులో తూగుతున్నారు. నిత్యావసర సరకులు, ఇతర వస్తువుల పేరుతో దందా సాగిస్తున్నారు.



**ఒక్క ఏడాదిలోనే 85 కిలోల ఎండు గంజాయి**

ఇటీవల ఒక్క పరిగి ప్రాంతంలోనే మూడు కేసులు నమోదయ్యాయి. ఐదుగురి నుంచి 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లావ్యాప్తంగా ఈ ఒక్క ఏడాదిలోనే 85 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు చెప్పారు. అందులో 23 మందిపై కేసులు పెట్టారని తెలిపారు.ఈ ఏడాది ఫిబ్రవరి 12న ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై 3.25 కిలోల గంజాయిని కరా?టక నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా, ఎక్సైజ్ పోలీసులు వారిని పట్టుకున్నారు. అనంతరం వారిద్దరిని రిమాండ్‌కు పంపించారు.పరిగి మండలం లక్ష్మీదేవిపల్లి గేటు సమీపంలో పరిగికి చెందిన ఒకరు, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన మరో యువకుడి దగ్గరి నంచి 260 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఏపీలో గత నెల 9న విశాఖ నుంచి వికారాబాద్ వైపు వస్తున్న రైలులో గంజాయి రవాణా చేస్తున్నారన్న సమాచారం అందడంతో ఆబ్కారీ అధికారులు అప్రమత్తమయ్యారు. అధికారులు 26 కిలోల ఎండు గంజాయిని వికారాబాద్ రైల్వే ఆసుపత్రి సమీపంలో స్వాధీనపర్చుకున్నారు.

**నిరంతరం పర్యవేక్షిస్తున్నా - మార్పు లేదు**

గంజాయి చాలావరకు కరా?టక రాష్ట్రం నుంచి ఇక్కడి జిల్లాకు సరఫరా అవుతోందని పోలీసులు అన్నారు. అమాయకులనే లక్ష్యంగా చేసుకుని కొందరు స్వార్థపరులు ఈ దందాను నడిపిస్తున్నారని చెప్పారు. ఈ ముఠాను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారని అధికారులు తెలిపారు. అలాగే నిరంతరం పర్యవేక్షిస్తునే ఉన్నారని అన్నారు. అయినప్పటికీ ఈ విక్రయాలకు అడ్డుకట్ట పడటం లేదన్నారు. పరిగి, వికారాబాద్, మోమిన్‌పేట, తాండూరు, బషీరాబాద్ వంటి తదితర ప్రాంతాల్లో తరచూ కేసులు నమోదవుతూనే ఉన్నాయని తెలిపారు.

**రైలు మార్గంలో**

ఇక్కడ రైలు సదుపాయమూ ఉండటంతో తాండూరు, వికారాబాద్ మీదుగా రవాణా అవుతోందని చెప్పారు. పొరుగు జిల్లా సంగారెడ్డిలోనూ కేసులు కలకలం రేపుతున్నాయని అన్నారు. రంగారెడ్డి జిల్లా బాలానగర్ ప్రాంతంలోని పరిశ్రమల్లో వేల సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పరిగికి తక్కువ దూరం కావడంతో అక్కడి నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయని అన్నారు.

**చాక్లెట్ల రూపంలో**

విక్రయదారులు గంజాయిని వివిధ రూపాల్లో అందిస్తున్నారని సమాచారం. గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నారని అన్నారు. నాలుగు నెలల కిందట రంగారెడ్డి జిల్లా కొందర్గు నుంచి తెచ్చి పరిగిలో విక్రయిస్తున్నట్లు అనుమానం రావడంతో వారిని పట్టుకుందామని కృషి చేశారు. విషయం తెలుసుకున్న వ్యాపారులు వెనక్కి వెళ్లిపోయారని చెప్పారు. పోలీసు, ఆబ్కారీ అధికారులు తనిఖీలు విస్తృతం చేసి ఈ గంజాయిని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

**దందాకు చెక్? పెట్టేందుకు సరికొత్త ఏఐ టూల్స్**

తెలంగాణలో మత్తు దందాను అరికట్టేందుకు ఈగల్? టీం ఏఐ టూల్స్?ను సిద్ధం చేసింది. సహాయ్?, షీల్డ్? పేరుతో తెలంగాణ ఈగల్? వెబ్?సైట్?లో పెట్టింది. ఎవరైనా తమకు డ్రగ్స్? గురించి ఎలాంటి సమాచారం తెలిసినా ఇందులో పంచుకునేలా రూపొందించారు. మరోవైపు షీల్డ్? పేరుతో రూపొందించిన ఏఐ టూల్?తో అనుమానాస్పద పరిస్థితులు ఉంటే ఎక్కువ ప్రమాద స్థాయి, లేకపోతే ముప్పు తక్కువగా ఉన్నట్లు ఇది గుర్తిస్తుంది. ఇక్కడ ఎవరిని సంప్రదించాలో ఫోన్? నంబరు కూడా తెరపై ప్రత్యక్షం అవుతుంది.



# సమర్థవంతంగా పత్తి కొనుగోలు

**• కలెక్టర్ కుమార్ దీపక్**

**టి మీడియా, డిసెంబర్ 23,బెల్లంపల్లి :**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలం రేపల్లెవాడలోనీ మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు.ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి రూ 8 వేల 110 మద్దతు ధర నిర?యించడం జరిగిందని తెలిపారు.అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిరీ?త సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు ఉన్నారు.

# రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

(మొదటిపేజీ తరువాయి..)

పరిశీలించారు. డీఎస్పీ ప్రసాద్?రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని రాజహంస గోల్డ్ హోమ్స్?లో ఉన్న చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్? బాబు ఇంట్లో కూడా ఏసీబీ తనిఖీలు చేపట్టారు. బ్యాంకు లావాదేవీలు, ఇతర రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం ఆయా రికార్డుల ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. వీటి ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.ఏసీబీ సీఇఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు: ఎన్టీఆర్? జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ పంజా విసిరింది. తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. కార్యాలయంతో పాటు విజయవాడ భవానీపురంలో నివాసం ఉంటున్న ఇంఛార్జ్ సబ్ రిజిస్టర్ మహమ్మద్ ఇంట్లో తనిఖీలు చేశారు. కొండపల్లిలో జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసంలోనూ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది.మరోవైపు గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. విజయనగరం జిల్లాలోని భోగాపురం, ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, నెల్లూరు జిల్లాలోని స్టోన్‌హౌస్‌పేట, విశాఖపట్నం జిల్లాలోని మధురవాడ, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనిశా అధికారులు తనిఖీలు చేపట్టారు.ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు మెరుపు దాడులు చేశారు. బయట వ్యక్తులను అనుమతించకుండా కార్యాలయం గేట్లు కూడా మూసేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా తనిఖీ చేస్తున్నామని ఏసీబీ అధికారులు వివరించారు.

# మేడారానికి రావొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్నడూ లేని విధంగా సీఎం యజ్ఞం చేస్తున్నారని అన్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర తెలిపేలా నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు.

**ఘనంగా మేడారం జాతర**

మేడారం ఆలయ పనులు 90 రోజుల్లో పూర్తి చేయాలని నిర?యించామన్న సీతక్క దానికనుగుణంగా విశాలమైన రోడ్లను సిద్ధం చేశామన్నారు. ఆదివాసీ విశ్వాసాలకు తగ్గట్లు ఆలయం రూపుదిద్దుకుంటోందని, మేడారం జాతర విజయవంతం కోసం కష్టపడుతున్నట్లు తెలిపారు. మేడారం జాతరను ఈసారి ఘనంగా నిర్వహిస్తామన్నారు. మన ఇంటి దేవతల జాతరకు అందరూ కలిసిరావాలని సీతక్క పిలుపునిచ్చారు. శిలలపై ఆచారాలు, సంప్రదాయాలు, గోత్రం చెక్కే పనుల్లో కొంత ఆలస్యమైందని అన్నారు.

**200 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా**

వంద రోజుల్లో సమ్మక్క ఆలయ అభివృద్ధికి ప్రణాళిక వేసుకున్నామని దానిలో భాగంగా జనవరి మొదటి వారంలోపు పనులు పూర్తి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 200 ఏళ్లకు పైగా చెక్కుచెదరని ఆలయం నిర్మిస్తున్నామన్న పొంగులేటి ఎన్ని అవాంతరాలు వచ్చినా 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం భక్తుల దర్శనాలతో పాటు ఆలయ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతిపక్ష నేతలతో పాటు అందరినీ మేడారానికి ఆహ్వానిస్తామని పక్క రాష్ట్రాల అధికారుల సాయంతో రాత్రింబవళ్లు పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**జనవరి చివరిలో జాతర**

వచ్చే జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర ఘనంగా జరగనుండటంతో అభివృద్ధి పనులను పూర్తిచేయాలని లక్ష్యంగా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి పరిశీలించారు. ముందుగా సమ్మక్క- సారలమ్మలకు పూజలు చేశారు. అనంతరం మేడారం అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ఈవో విజ్ఞప్తి**

మేడారంలో కొత్తగా నిర్మించిన పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల పునఃప్రతిష్ఠాపన దృష్ట్యా భక్తులకు దర్శనాలు నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో ప్రకటించారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఒకరోజు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సీఎం రేవంత్? రెడ్డి సెప్టెంబరు నెలలో మేడారం వచ్చి సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ గొప్ప అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ఆయన టీపీసీసీ చీఫ్?గా ఉన్నప్పుడు ఫిబ్రవరి 6, 2023న మేడారం నుంచే తన పాదయాత్ర మొదలుపెట్టినట్లు సైతం గుర్తుచేశారు. సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# రాహుల్‌ది భారత్ బద్‌నామ్ యాత్ర

(మొదటిపేజీ తరువాయి..)

అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.

**మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు**

బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బెల్స్'గా అభివరి?ంచిన ఆయన, భారత్‌ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్? లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌ను లీడర్ ఆఫ్ ప్రొపగాండాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్‌నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు.

**ప్రతిపక్ష నేత కాదు- దేశ వ్యతిరేక నేత: శోభా కరంద్లాజే**

కేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్‌పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

**మదీ పాలనలో భారత్ ఎదుగుదల- బీజేపీ**

గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో బలమైన దేశంగా ఎదిగిందని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. స్వయం సమృద్ధి సాధించిన భారత్‌ను చూసి రాహుల్ గాంధీ తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. ప్రజల మద్దతుతో బీజేపీ వరుసగా విజయం సాధిస్తుండటమే రాహుల్ విమర్శలకు కారణమన్నారు.

# హయత్‌నగర్‌లో స్థానికుల ఆందోళన

**• హామీ ఇచ్చిన కోమటిరెడ్డి**

**టి మీడియా, డిసెంబర్ 23 , హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి-65. ఆ రోడ్డు దాటడం అంటే అదో పెద్ద సాహసమే అని స్థానికులు వణికిపోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి వస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మృత్యుగండాల నుంచి బయటపడేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు హయత్‌నగర్‌లో జాతీయ రహదారిపై స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అకారణంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ - విజయవాడ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.



**జాతీయ రహదారా మృత్యు మార్గమా**

మన్సూరాబాద్ కార్పొరేటర్ నరసింహా రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డితో పాటు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సమీప కాలనీ వాసులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఇది జాతీయ రహదారా? మృత్యు మార్గమా? అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇటీవల రోడ్డు దాటుతూ వైద్య విద్యార్థిని ఐశ్వర్య మృతి చెందిన నేపథ్యంలో స్థానికులు ఈ నిరసనకు దిగారు. విజయవాడ జాతీయ రహదారి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, జనాలు ప్రాణాలు కోల్పోతున్నారని? ఈటీవి, ఈనాడు కథనాలను ప్రచురించాయి.

**వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి**

హయత్‌నగర్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి లేకపోవడం, స్థానికులు ఆందోళనకు దిగడంతో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి స్పందించారు. వెంటనే లెక్చరర్స్ కాలనీ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మూడు నెలల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అభ్యంతరాల వల్ల పనులు ఆలస్యమయ్యాయని చెప్పారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు లెక్చరర్స్ కాలనీ వద్ద పరిస్థితిని పరిశీలించారు. దీంతో త్వరలోనే కాలనీవాసుల కోరిక మేరకు ఫుట్? ఓవర్? బ్రిడ్జి అందుబాటులోకి రానుంది.ఇక్కడ సిగ్నల్ లేదు. దీని కారణంగా వాహనాలు వేగంగా దూసుకువస్తున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మొన్ననే మెడికల్? స్టూడెంట్ స్పాట్?లోనే మృతి చెందింది. ఆమె తండ్రి ఇప్పటికి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. వెంటనే ఫుట్? ఓవర్? బ్రిడ్జిని నిర్మించాలి" -నరసింహ రెడ్డి, మన్సురాబాద్ కార్పొరేటర్

**రోడ్డు దాటేందుకు అనేక ఇబ్బందులు**

విద్యా సంస్థలు, కళాశాలలు, షాపింగ్ కేంద్రాల కోసం స్థానికులు నిత్యం హైదరాబాద్?-విజయవాడ జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు దాటక తప్పని పరిస్థితి. అలాంటి సందర్భంలోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే రహదారి పొడవునా గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో రోడ్డు దాటడం చాలా ఇబ్బందిగా మారింది.ఎన్?హెచ్?ఏఐ వారికి జాతీయ రహదారి ఇక్కడ వేసేటప్పుడు ఇక్కడ అవసరమున్నచోట ఫుట్? ఓవర్? బ్రిడ్జిలు నిర్మించాలని విజ్ఞప్తి చేశాం. పోలీసు, మున్సిపల్?, రోడ్డు శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఫుట్?ఓవర్? బ్రిడ్జి నిర్మిస్తే ఈ ప్రమాదాలు జరకుండా ఉండేవి" -నవజీవన్? రెడ్డి, హయత్?నగర్? కార్పొరేటర్ఉదాహరణకు భాగ్యలత కాలనీ కమాన్ వద్ద బస్సు దిగితే రహదారి అవతలి వైపున కాలనీలకు వెళ్లాలంటే ఆటోనగర్ వరకు వెళ్లి వెనక్కి రావాలి. అంటే, సుమారు 5 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హరిణ వనస్థలిపురం పార్కు వద్ద దిగి భాగ్యలత కాలనీలోకి వెళ్లాలన్నా అంతే దూరం వెళ్లాల్సిన తప్పని పరిస్థితి. దీంతో చాలామంది గిల్స్ మధ్యలో నుంచే రోడ్డు దాటుతూ ఇలా ప్రమాదాల బారిన పడుతున్నారు.పిల్లలకు, మాకు రోడ్డు దాటాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ఇక్కడ ప్రతి కాలనీ వాళ్లు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. మా సమస్యలను జీహెచ్ఎంసీ వాళ్లు అస్సలు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం పరిష్కారం కోసం ఫుచ్? ఓవర్? బ్రిడ్జి కడితే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాం" - స్థానికురాలు.

# ప్రమాదాలు జరుగకుండా ఏర్పాట్లపై నివేదిక

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టి మీడియా, డిసెంబర్ 23,వనపర్తి:**




వనపర్తి జిల్లాలో విస్తరించి ఉన్న జాతీయ రహదారి, ఆర్ అండ్ బి రోడ్లపై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు అవసరమైన ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎలాంటి ఏర్పాట్లు కావాలి అనే విషయాలను పోలీస్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగితే ముందుగా 1033 నెంబరు క ఫోన్ చేయాలి అనే విషయాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆలస్యం కాకుండా ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను దగ్గరలోని ఏ ఆసుపత్రికి తీసుకువెళ్ళాలి అనే విషయాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకొని ఉండాలని సూచించారు. అది ప్రైవేట్ అయిన ప్రభుత్వ ఆసుపత్రి అయిన పర్వాలేదు అన్నారు.జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్ స్పాట్ లు వెల్టూరు, పాలెం, మదర్ థెరిసా కూడలి, అమడబాకుల, రంగాపూర్, ఆనందభవన్ వంటి చోట్ల ప్రమాద నివారణ చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా ప్రమాదాలు జరగటానికి కారణాలు ఏంటి అనే విషయాలు అన్వేషించాలన్నారు. జనవరి నెలలో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, వేగం కొలిచే యంత్రాలు వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్**

పట్టణంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ పనిచేసే విధంగా మరమ్మతులు చేయించడంతో పాటు బస్టాండ్ కూడలి, అంబేద్కర్ కూడలి లో సైతం కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జనవరి ఒకటి నుండి ద్విచక్ర వాహనం నడిపేవారు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని లేదంటే జరిమానాలు విధించాలని సుచించారు. త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా నడపటం వంటి వాటి పై కటినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మదనపూర్ బ్రిడ్జి పనులు ఎట్టిపరిస్థితుల్లోనూ వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రోడ్లు భవనాల ఇంజనీరును ఆదేశించారు. వనపర్తి రోడ్డు వద్ద అండర్ వే బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బాలాజీ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, ఆర్టీవో మానస, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ ఈ. ఈ ఆర్ అండ్ బి సీతారామ స్వామి, డి.యం. ఆర్టీసీ, జాతీయ రహదారి ఇంజనీర్లు, కాంట్రాక్టరు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖలో 53 మందికి పదోన్నతులు

**టి మీడియా, డిసెంబర్ 23,హైదరాబాద్ :**




ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో డీపీసీ (డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ) ద్వారా 53 మంది అధికారులకు పదోన్నతులు వచ్చాయి. సోమవారం జరిగిన సమావేశంలో డీపీసీ ఛైర్మన్ వికాష్‌రాజ్, జెడీ కన్వీనర్ సెక్రటరీ బెనహార్ మహేష్ దత్ ఎక్కా, డీపీసీ మెంబర్స్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్‌రావు, ఎక్సైజ్ కమిషనర్ సీ హరికిరణ్, ఇండస్ట్రియల్ సెక్రెటరీ సంజయ్ కుమార్.. 53 మంది ఎక్సైజ్ అధికారుల పదోన్నతుల కోసం సిఫారసు చేశారు. అడిషనల్ కమిషనర్లుగా ఇద్దరికి, జాయింట్ కమిషనర్లుగా ఇద్దరికి, డిప్యూటకమిషనర్లుగా 12 మందికి, అసిస్టెంట్ కమిషనర్లుగా 14 మందికి, ఎక్సైజ్ సూపరింటెండ్‌లుగా 23 మందికి డీపీసీ ద్వారా పదోన్నతులు వచ్చాయి. ఈ పదోన్నతులపై ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో జీవో జారీ చేయనుందని తెలిసింది. పదోన్నతులు వచ్చిన అధికారులందరూ మంగళవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సీ హరికిరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.కమిషనర్‌ను కలిసిన వారిలో అడిషనర్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, జాయింట్ కమిషనర్ సురేష్ రాథోడ్, డిప్యూటీ కమిషనర్లు పీ దశరథ్, అనిల్ కుమార్ రెడ్డి, ఏసీలు చంద్రయ్య, శ్రీధర్, శ్రీనివాసులు, ఈసీలు ప్రదీప్‌రావు, కృష? ప్రియ, ఉజ్వలరెడ్డి, జీవన్ కిరణ్‌లు ఉన్నారు.




# దీటైన పోటీలో సింగరేణి

**• మందమర్రి జీఎం రాధాకృష్ణ**

**టి మీడియా, డిసెంబర్ 23,బెల్లంపల్లి:**

సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచ దేశాలతో దీటైన పోటీతో ముందడుగు వేస్తున్నదని మందమర్రి జీఎం ఎన్ రాధకృష? అన్నారు. మంగళవారం సింగరేణి ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమరి ఏరియా జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష? జెండా ను ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ ఆవిరావే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా జరిగిన సింగరేణి ఆవిరావే దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు.ఉద్యోగుల శ్రమతోనే బొగ్గు వెలికి తీసే స్థాయి నుండి ప్రపంచ దేశాలతో దీటుగా అత్యాధునిక యంత్రాలను ఉపయోగించే స్థాయికి సింగరేణి చేరుకుందన్నారు. దేశాలలోని బహిరంగ గనులలో అన్ని బొగ్గు గనులకు దీటుగా సింగరేణి సంస్థ పని చేస్తుందని అన్నారు. సింగరేణి ఉత్పత్తి మాత్రమే ధ్యేయంగా కాకుండా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి కూడా బాధ్యతగా పనిచేస్తుందని వెల్లడించారు. ఈ సంవత్సరం 2025%--%26, ఏప్రిల్ 2025 నుంచి తేది:17.12.2025 వరకు కంపెనీ మొత్తానికి నిర్దేశించిన ఉత్పతి లక్ష్యం%--%48.34 మెట్రిక్ టన్నులు కాగా 41.11 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసి 85% సాధించామని అన్నారు.బొగ్గు మార్కెట్లో మనం ఈ పోటీ పరిస్థితిని ఎదుర్కొని నిలబడాలంటే మన ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించుకోవాలని, యంత్రాలను మనం ప్రతి షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు వినియోగించి ఉత్పత్తి సాధించాలని ఉద్బోధించారు. ఈ విషయంపై మనం ప్రతి మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశాల్లోనూ గనుల మీద చెప్తూనే ఉన్నామని తెలిపారు. పనిగంటలు కొంత మెరుగైనప్పటికీ ప్రతి షిఫ్ట్ లో కార్మికుల పనిగంటలు యంత్రాల పనిగంటలు ఇంకా పెరగాల్సి ఉందని, అప్పుడే మనం ఉత్పత్తి వ్యయం తగ్గించుకోగలుగుతామన్నారు.మందమరి ఏరియాలో 5976 మంది రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా రూ.8 లక్షల కార్పొరేట్ వైద్య బీమా సదుపాయం మన కంపెనీ అందిస్తుందన్నారు. ఉద్యోగులు సొంతగృహ నిర్మాణానికి తీసుకున్న 10 లక్షల రుణం మీద చెల్లించే వడ్డీని కంపెనే చెల్లిస్తోందని ఇప్పటివరకు 570 మందికి ఇంటి రుణం పై వడ్డీ చెల్లించామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మందమర్రి ఏరియాలో 110 మెగావాట్ల సౌర విద్యుత్ శక్తిని కూడా ఉత్పత్తి చేస్తున్నామన్నారు. మనం %--% మన కోసం, మన కంపెనీ కోసం, మన రాష్ట్రం కోసం, పనిచేస్తున్నామనే భావాన్ని మనసా వాచా కర్మణా ఆచరిస్తూ సమిష్టిగా కృషి చేస్తూ కంపెనీకి మంచి పేరు, బంగారు భవిష్యత్తును అందించాలని కోరారు.

**సన్మానం:** ఈ సందరరేగా మందమర్రి ఏరియాలో ఉత్తమ అధికారులు మరియు %చీజబౌా% ఉద్యోగులకు ఘనంగా సన్మాన%శీ% చేశారు. అనంతరం సింగరేణి హై స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష?, ఎస్ఓ టు జిఎంజిఎల్ ప్రసాద్, సీఎంఓ ఏఐ మందమర్రి అధ్యక్షులు రమేష్, మందమర్రి ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జనరల్ మేనేజర్ కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది, అన్ని గనుల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.